# కర్నూలు | నంద్యాల వార్త

24 ఆగస్టు , 2022 బుధవారం పేజీలు 4


## సంక్షేమ పథకాల అమలులో.. కలెక్టర్లు, అధికారులు శ్రద్ధ పెట్టాలి



**నంద్యాల,ఆగష్టు 23,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోటు పాట్లు లేకుండా మరింత సమరథవంతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను మంగళవారం ఆదేశించారు. తాడె పల్లి క్యాంపుకార్యాలయం నుంచి ఉపాధిహామీ పనులు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్.వై.స్,ఆర్. హెల్త్ క్లినిక్‌లు, ఎఎంసియులు మరిఉ బిఎంసి యులు, డిజిటల్ లైబ్రెరీల భవన నిర్మాణాలు, నాడు నేడు పనులు, హౌసింగ్ ఇళ్ళ పట్టాలు, జగననన హౌసింగ్ ప్రోగ్రాం 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణి, ఏపి టిడ్కో ఇళ్ళు వై.యస్.ఆర్.జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం, స్పందన గ్రీవెన్స్ నేషనల్ హైవేస్ ఇరిగేషన్‌కు సంభంధించి భూసేకరణ తదితర అంశాల పటిష్టతపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.యం.మాట్లాడుతు భవనాల నిర్మాణాలకు నిధులు కొరత లేదని జిల్లా కలెక్టర్లు సంభంధిత అధికారులు మరింత శ్రద్ద పెట్టాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు సగటు వేతనం రూ.205 ఉందని దానిని 240కి తీసుకెళ్ళాల చర్యలు తీసుకోవాలన్నారు. 2వ విడతలో నాడు నేడు కింద చేపట్టిన పాఠశాలలు పూర్తికావాలని, కలెక్టర్లు ఈ విషయమై ఎప్పటికప్పుడు పరయవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ నెల 25న నేతన్న నేస్తం, వచ్చే నెల 22న వై.యస్.ఆర్. చేయూత, లబ్దిదారులకు అందించనున్నామని.. సచివాలయ సిబ్బంది సహకారంతో దిశ యాప్ ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

## 'వైసీపీ హాయంలో.. సంక్షేమ పథకాల జాతర

**- అట్టహాసంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం**

**బెలుం(కొలిమిగుండ్ల), ఆగష్టు 23, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాల జాతర కొనసాగుతోందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెలుం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు బాచం వెంకటసుబ్బారెడ్డి, టపాల్ హుశేని, దస్తగిరి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పథకాలను అందని వారిని గుర్తించి, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆల్‌ఫ్రెడ్, ఎంపిడిఒ సుబ్బరాజు, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సర్పంచ్‌లు మొలక రాజారెడ్డి, మహెశ్‌రెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, కోటపాడు ఈశ్వరరెడ్డి, మీర్జాపురం బాలహుశేనినాయుడు, కుమార్, ఈశ్వరయ్య పలువురు వైసీపీ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



## బార్లలో.. బాదుడు..!

- బార్లలో యాజమానుల ఇష్టారాజ్యం
- బ్రాండెడ్ మద్యంతో దోపిడి..
- బార్లలో అధిక వసూలు
- తనిఖీలు నిర్వహించని అధికారులు



**మద్యం ధరలు చూస్తే మందుబాబులకు తాగక ముందే కిక్కెత్తుతోంది. పని ఇంత ధర పెట్టి నచ్చిన బ్రాండ్ తాగుదామనుకుంటే ఆ పరిస్థితి లేదు. అదేంటో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో కనిపించని ప్రముఖ బ్రాండ్‌ల బార్లలో మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయి. ఇదే అదునుగా బార్ల యాజమానులు మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటున్నారు. గతంలో షాపుల్లో అన్ని బ్రాండ్‌లు ఉండేవి. ఇప్పుడు అనామక బ్రాండ్లు వచ్చాయి. ఈ మద్యం కూడ తాగేందుకు చాలా ఇబ్బందిగా ఉందని అనారోగ్యం పాలవుతున్నట్లు మందుబాబులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో మందుబాబులు ఎక్కువగా పాత బ్రాండ్లపైనే మొగ్గుచూపుతున్నారు. అయితే కింగ్‌ఫిషర్, మేన్సస్‌హౌస్, మార్ఫ్యూస్,బ్లెండర్‌స్ప్రైడ్, కైరాన వంటి బ్రాండ్లు ప్రభుత్వ దుకాణాల్లో దొరకడం లేదు. ఉదాహరణకు ఒక దుకాణానికి రోజుకు వందకేసులు అవసరమైతే పదికేసులతో సరిపెడుతున్నారు. మిగిలినవన్నీ కొత్త బ్రాండ్లతో నింపేస్తున్నారు. అయితే పాత బ్రాండ్లన్నీ బార్లలో దొరకుతుండడం గమనార్హం. ప్రభుత్వ దుకాణాలుకు రాని సరుకు బార్లకు ఎలా వస్తుందన్నదే ఇక్కడ ప్రశ్న.**

• వివరాలు 2లో

**ఎమ్మిగనూరు ఆగష్టు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ దుకాణాలు ప్రారంభించిన మొదట్లో ఆయా సూపర్‌వైజర్లు వారికి జరిగే సేల్ ప్రకారం బ్రాండ్లను స్టాక్ పెట్టేవారు. కానీ రాను రాను మందు సరఫరా అంతా ఎక్సైజ్ అధికారులు లాగేసుకున్నారు. ఇప్పుడు ఏ దుకాణానికి ఏ బ్రాండ్ సరుకు ఎంత పంపాలన్నది అధికారులే నిర్ణయిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో బార్ల యాజమానులు కూడ ఎక్కువగా పాత బ్రాండ్లకే పాధాన్యతన ఇస్తున్నారు. ప్రభుత్వ దుకాణాలకు ఆరకొరగా సర్దుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత బ్రాండ్ మందులన్ని బార్లకు తరలిస్తూ కొత్త కొత్త బ్రాండ్ల మద్యాన్ని ప్రభుత్వ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వ దుకాణాల్లో మంచి బ్రాండ్లు లేకపోవడంతో ఎక్కువ మంది బార్లవైపు చూస్తున్నారు. ఇదే అదునుగా బార్లలో దోపిడికి తెరలేపారు.గతంలో బార్లలో బీరు లేదా క్వార్టర్ సీసా ఎంఆర్‌పిపై రూ.50 అధికంగా వసూలు చేస్తుండేవారు.

## శ్రీశైలం డ్యాం క్రస్ట్‌గేట్ల మూసివేత

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు23,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు వచ్చిచేరుతున్న వరద నీరు తగ్గుముఖం పట్టడంతో డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను పూర్తిగా జలశయం ఇంజనీర్లు మూసివేశారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 99,456 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,180 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 17,380 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,55,016 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ మంగళవారం సాయంత్రం 3గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.4385 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్–కో అదికారులు విద్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,552 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే..



**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** పట్టణంలోని హాజీనగర్‌లో గల 21వ అంగన్వాడీ కేంద్రాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తనిఖీ చేశారు. ఎమ్మెల్యే చిన్నారులు గులాభి పూలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఆయన ఎంత మంది పిల్లలు ఉన్నారు, వారికి మెను ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని చిన్నారుల కోసం వండిన ఆహారాన్ని ఆయన రుచి చూశారు. వారు ఎలా చదువుతున్నారు తెలుసుకునేందుకు ఎబిసిడిలు, నెలల పేర్లు వారు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. చిన్నారులకు పౌష్టికరమైన వాటిని కొని పెట్టాలని కొంత నగదును అందజేశారు. మంగళవారం 14వ సచివాలయ పరిధిలోని హాజీనగర్, మారుతినగర్ వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ది పొందింది వివరిస్తూ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, ఈ మూడేళ్ళలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనిహామీలను 90 శాతం నెరవేర్చిన జగన్‌కు అందరు అండగా నిలవాలని ఆయన తెలిపారు.అధికారులతో రైతులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మరి కొన్ని చోట్ల సి.సి. రోడ్లు, డ్రైనేజీల పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి స్తానికులు తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పం ధించి సంభంధిత అధికారులను ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. అనంతరం హాజీనగర్ లోని ఉర్దు పాఠశాలను తనిఖీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాజీ నగర్‌లో ఓవ్యక్తి అనారోగ్యంతో భాధ పడుతుండగా అతనికి చికిత్స నిమిత్తం మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ రూ.2 వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, రాష్ట్ర ఉర్దుఅకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్,సింగిల్‌విండో చైర్మన్‌సగినేల ఉశేనయ్య, వైకాపా నాయకులు అయ్యన్న, జాన్, విక్టర్‌బాబు,తహాసిల్దార్ రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ శ్రీమతి బేబి, మున్సిపల్ డి.ఇ.నాయబ్‌రసూల్, ఎ.ఇ.భాను ప్రతాప్, ఐ.సి.డి.యస్. సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, విధ్యుత్ ఏ.ఇ.శ్రీరాములు, సి.ఐ.సుధాకర్ రెడ్డి, వి.ఆర్.ఓ,లు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఇసుక డంప్ యార్డును పరిశీలించిన ఎమ్మెల్యే:** హాస్పటల్ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డంప్ యార్డు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తనిఖీ చేశారు.ఈసంధర్భంగా ఇసుక ఎన్ని ట్రిప్పులు ఎవరెవరికి పోయాయని రికార్డులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ కాలనీ లబ్దిదారుల కొరకు ఏర్పాటు చేసిన ఇస్తుక డంప్‌లో అక్రమాలు జరిగినట్లుగా నాకు ఫిర్యాదులు అందుతున్నాయని ఇసుకను పక్కదారి పట్టించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మీకు రద్దు చేసేందుకు కూడ వెనుకాడమని ఆయన హెచ్చరించారు. సంభంధిత అధికారులు కూడ ఇక్కడ నిఘాపెట్టి ఇసుక పకకదారి పట్టకుండా చూడాలని ఆదేశించారు.

## జగనన్న పాలనకు ప్రజలు జేజేలు..

- గ్రామంలో సిసిరోడ్డు ఏర్పాటుకు భూమి
- మంత్రికి బాణసంచా,పూలమాలతో గ్రామస్తులు ఘనస్వాగతం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



**చిప్పగిరి,ఆగష్టు 23,ప్రభాతవార్త :** గత టిడిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాల్లో మాత్రమే కనిపించేదని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బంటనహాలు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. గ్రామస్తులు మంత్రి జయరాంకు ఘన స్వాగతం పలికారు. మొదట గ్రామంలో విగ్రహ ప్రతిష్టకు సిద్దంగా ఉన్న వినాయక,సుంకులమ్మ, ఆంజనేయస్వామిల విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన రోజునుంచి సంక్షేమం,అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడ సిఎం జగన్ అమలు చేశారన్నారు. ఇదిలావుండగా ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు ప్రభుత్వం కేటాయించిందని, బంటనహాలు గ్రామం ఆమ్లెట్ విలేజ్ కావడంతో రూ.10లక్షలు ఈ గ్రామానికి కేటాయించి గ్రామ స్మశాన వాటికకు వెళ్లే దారికి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కుల,మత పార్టీలకు అతీతంగా అర్హతలే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి జయరాం స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకంగా పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రస్తుతం తాము అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లగా చూస్తున్నామని అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాల వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.బంటనహాలు గ్రామంలో సంక్షేమ పథకాలు మరియు భీమా ద్వార సుమారు రూ.1కోటి85 లక్షలు అందాయని ఇటువంటి ప్రయోజనం ఏ ప్రభుత్వంలో కూడ ప్రజలు పొందలేదని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు సచివాలయాలను తమ ప్రభుత్వం ఏర్పాటు చేసి రూ.1లక్ష10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి,రెండేళ్ల అనంతరం వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమించారన్నారు. సచివాలయ ఉద్యోగులు జగనన్నకు రుణపడి ఉండాలని రానున్న 2024ఎన్నికల్లో సచివాలయ ఉద్యోగులు కీలకపాత్ర పోషించబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,చిప్పగిరి వైసిపి మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ,వాల్మీకి సేన రాష్ట్ర అధ్యక్షుడు ఏరూరు రంగస్వామి,ఎంపిపి హేమలత భర్త మారయ్య,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు,నేమకల్ సర్పంచ్ ప్రేమ్‌కుమార్,నంచర్ల సర్పంచ్ భీమ,లక్ష్మీదేవి, నాయకులు పరమేష్, రాజన్న, రమేష్, సూరి, బాలకృష్ణ, నాగేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్ధాల నిర్మూలన.. అందరి భాధ్యత

**: జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల,ఆగష్టు 23,ప్రభాతవార్త:** ముశత మారకద్రవ్యాల బారిన పడి బంగారు భంగారు భవిషత్తును చేతులారా నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో మారకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణ,అవగాహన కార్యక్రమాలలో బాగంగా పోష్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతు ఒక్కసారి యువత వీటికి బానిసైతే చాలు మత్తుమందులు ధూమపాన, ఖైనీ, గుటా ్కలతో పాటు మద్యవంటి వ ్యసనాలకు బలి అవుతున్నారని ఆయన అన్నారు. కార ్యక్రమంలో ఎఐవైయఫ్ నాయకులు రవి, మనోహార్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇదేమి బ్రిడ్జి సార్..!

- జాతీయ రహదారి సగం బ్రిడ్జి వేసి మూడుతొర్రలు పెట్టారు..
- గంట వర్షానికి సమీప కాలనీ మొత్తం వర్షపు నీటితో మునిగిపోయింది..



**ఆదోని,ఆగష్టు 23,ప్రభాతవార్త :** ఆదోని,ఆలూరు జాతీయ రహదారి 167పనులు జరిపించిన అధికారులు,ఆదోని పట్టణానికి సంబంధించిన డ్రైనేజీ,వర్షం నీరు మొత్తం ఈ కాలువలోనే వెలతాయని తెలిసి కూడ సమీప కాలనీలను దృష్టిలో ఉంచుకోకుండ తూతూమంత్రంగా ఒకపక్కన మాత్రమే సగం బ్రిడ్జినిర్మాణం జరిపి చేతులు దులుపుకుని ఆ బ్రిడ్జికి మూడు తొర్రలువేసి వెళ్లిపోయారు. మంగళవారం రోజు సాయంత్రం కురిసిన గంట వర్షానికి అతలాకుతలమై ఆదోని పురవీధుల నుంచి వచ్చే వర్షం కాస్త బ్రిడ్జి ఎత్తు పెరిగిపోయేసరికి అంత పెద్ద బ్రిడ్జికి చిన్నగా మూడు తొర్రలు ఉండేసరికి నీరు ఎటుపోవాలో తెలియక సమీపాన ఉన్న ఆర్ఆర్ లేబర్ కాలనీలోకి వెనక్కి నీరు చేరి నదులను తలపించేలా నీరు చేరింది. దీంతో కాలనీ ప్రజలు భయంగుప్పెట్లో ఎటువెల్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. కొత్తగా వేసిన బ్రిడ్జికూడ కోతకు గురై సగానికి పైగా బ్రిడ్జి కొట్టుకుపోయింది. రోడ్డులో ప్రయాణించే బస్సులు,కార్లు,ద్విచక్ర వాహనదారులు,కోతకు గురవుతున్నా బ్రిడ్జిని చూస్తూ భగవంతుడా ఈ గండాన్ని గట్టెక్కించి మాగూడు చేర్చుదేవుడా అంటూ గుండెలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించారు. నాసిరకంతో,నిర్లక్ష్యంతో వేసి కోతకు గురవుతున్న బ్రిడ్జిని చూస్తూ గంటవర్షానికే ఇలా ఉందంటే భారీ వర్షం వస్తే సమీప కాలనీల పరిస్థితి ఏంటని ఈరోజు రాత్రిలోపు ఈ బ్రిడ్జి మొత్తం కూడ కోతకు గురవక తప్పదంటూ సంబంధిత కాంట్రాక్టర్లను,అధికారులను అదిచేశాము..ఇది చేశాము..అంటూ చెప్పుకుంటున్న పాలకులపై సమీప కాలనీవాసులు,ప్రయాణికులు మండిపడుతూ తీవ్ర విమర్శల వర్షం కురిపించారు.



## నాటుసారా కట్టడిలో రాజీ లేదు

- సారా మహమ్మారితో భర్తల్ని కోల్పోయిన మహిళల బాధ వర్ణనాతీతం
- అభివృద్ధి నిరోధకులైన తెదేపా నేతల్ని ప్రజలు నమ్మరు
- నిర్భయంగా సమస్యల్ని చెప్పుకోండి
- గని 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో కాటసాని వ్యాఖ్యలు



**గడివేముల ఆగస్ట్ 23 ప్రభాతవార్త :** ప్రజల నమ్మకాన్ని కోల్పోయి ఒకప్పటి స్థాయి తలకిందులైనా...తెదేపా నేతలు తమ తీరు మార్చుకోకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారని శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి విమర్శించారు.మంగళవారం ఆయన గని గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామమంతా కలియదిరిగారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ కాలనీల్లోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రయోజన పత్రాల్ని అందించి, సంక్షేమ ఫలాలు అందాయా లేదా అని ఆరా తీశారు.
బీసీ కాలనీకి చెందిన సుబ్బమ్మ విధవరాలైన తన కుమార్తె వయసు ఆధార్‌లో ఎక్కువగా ఉండటంతో బీమా ప్రయోజనం దక్కటం లేదని వాపోయారు. మాల వెంకటస్వామి కుటుంబ సభ్యులు వారసత్వంగా తాము నిర్వహిస్తున్న సల్వాద్ మేటీని స్థానిక వైకాపా నాయకులు కక్షగట్టి వేరేవారికి ఇప్పించారని గోడు వెళ్లబోసుకున్నారు.ఎస్సీ కాలనీకి చెందిన సామక్క పునరావాస సాయం దక్కక తాము నానాయాతన పడుతున్నామని న్యాయం చేయాలని కోరారు. ఎప్పుడో 1987లో నిర్మించుకున్న తన ఇల్లు శిథిలావస్థకు చేరిందని...దయుంచి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని అదే కాలనీకి చెందిన లక్ష్మీదేవి విన్నవించుకున్నారు.అందరి సమస్యల్ని సావధానంగా విన్న ఎమ్మెల్యే సంబంధింత సిబ్బందితో మాట్లాడి సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడే ఉన్న ప్రత్యేక ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వివాదాస్పద భూముల విషయంలో అసలు సాగుదారులకే హక్కులు కల్పించాలని, ఎక్కడా రాజీ పడొద్దని తహసీల్దారుకు సూచించారు. నాటుసారా దెబ్బకు చిన్న వయసులోనే భర్తల్ని కోల్పోయిన మహిళల్ని చూస్తే బాధ కలుగుతోందని..తప్పక సారాను నిర్మూలిస్తామని తెలిపారు. తెదేపా నేతలు అనవసరంగా వారి కార్యకర్తల్ని రెచ్చగొట్టి అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో ఎక్కువగా పక్కా ఇళ్లు, స్థలాలు, పునరావాసం, సారా అమ్మకాల అంశాలపై ప్రజలు విన్నవించుకున్నారు. జడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో విజయసింహారెడ్డి, ఈవోఆర్డీ ఖాలీక్, ఎస్సై వెంకటసుబ్బయ్య, సర్పంచ్ తులసమ్మ, నాయకులు ఆనందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పలు గ్రామాల వైకాపా నాయకులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి ప్రధోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,అగస్టు23,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళ వారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్ర స్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.



# ఆదోని అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం..



**ఆదోనిలీగల్, ఆగస్టు23, ప్రభాతవార్త ;** ఆదోని మున్సిపాలిటీలో మూడేళ్లలో జరిగిన అభివృద్ధిపై బహిరంగచర్చకు సిద్ధమా అని వైఎస్సార్సీపీ నాయకులు సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, లింగాయతీ కార్పొరేషన్, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్లు పోలకల్ రేణుక, మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణాధ్యక్షుడు దేవా, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి తదితరులు అభివృద్ధిపై టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. మంగళవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014 నుంచి ఆదోని అభివృద్ధి చెందలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె క్రిష్టమ్మ, ప్రతిపక్ష నాయకుడు శ్రీకాంత్‌రెడ్డికి ఆదోని అభివృద్ధి జరగడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీనే అధికారంలో ఉందని, ఆనాడు అభివృద్ధిపై టీడీపీశ్రేణులు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. నేడు ఆదోనిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపై బురదజల్లే ప్రకటనలు చేయడం భావ్యం కాదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జూలై 5న ఆదోనికి వచ్చిన సందర్భంలో రోడ్ల విస్తరణకు రూ.50 కోట్లు, అర్ధాంతరంగా నిలిచిపోయిన ఆలూరు-ఆస్పరి రోడ్డుకు రూ.80 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని టీడీపీ నాయకులు విమర్శలు చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రమేష్‌యాదవ్, నరసింహమూర్తి, సుధాకర్, మునీర్‌అహ్మద్, రామలింగేశ్వరయాదవ్, అమాన్, రఫిక్‌అహ్మద్, వైస్ చైర్మన్ నరసింహులు పాల్గొన్నారు.

## బార్లలో..బాదుడు

**(మొదటి పేజీ తరువాయి)** పెద్ద హోటళ్ళలో ఉన్న బార్లలో తప్పితే మిగిలిన అన్ని బార్లలో దాదాపు ఇదే ధరను అనుసరించేవారు. ఇటీవల రూ.70 అధికంగా వసూలు చేస్తూ వచ్చారని మందుబాబులు ఆరోపిస్తున్నారు.బ్రాండ్ మద్యానికి డిమాండ్ పెరగడంతో బార్లలో ధరలు అమాంతం పెంచేశారు. ఎమ్మిగనూరులో ఉన్న బార్లలలో రూ.50 నుంచి రూ.80 వరకు అధికంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత ధర ఏమిటని మందుబాబులు ప్రశ్నిస్తే బార్లలోని సిబ్బంది మందుబాబులను దురుసుగా ప్రవరిస్తున్నట్లు తెలుపుతున్నారు. బార్లలలో పలానా రేటుకే అమ్ముకోవాలన్న నిబంధనలేమి లేదు, నచ్చిన ధరకు అమ్ముకుంటాం, తాము అందరికీ మామూళ్ల ఇవ్వాలంటే ఆ మాత్రం ధరకు అమ్మకపోతే గిట్టుబాటు కాదు అంటే ఓ బారు యాజమాని వ్యాఖ్యానించడం గమనార్హం అని మందు బాబులు వాపోతున్నారు. అంతేకాకుండా కొంతమంది మద్యం దుకాణాల సూపర్‌వైజర్లు ఆరకొర వచ్చిన బ్రాండెడ్ మద్యాన్ని బార్ల యాజమాన్యం దగ్గర ఒక్కో మద్యం సీసాకు కమిషన్ తీసుకొని బార్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇంత బహిరంగంగా దోపిడి జరుగుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడ చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి గ్రామోత్సవేడుకలు



**కోవెలకుంట్ల,అగస్టు 232,ప్రభాతవార్త :** శ్రీకృష్ణాష్టిమి జన్మ గ్రామోత్సవ వేడుకలు మంగళవారము మద్యహ్నాము 2గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ పల్లకిని పారిశ్రామిక వేత్త ఉపసర్పంచు అయిన జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి తనప భుజము ఒడ్డి పల్లకీని మోశారు. గత 5 రోజులు క్రితము ప్రభోనందస్వామి భక్తులు కమిటి అద్యక్షులు జనార్దన్‌రామసుబ్బారెడ్డి అద్వర్యంలో జిసిఆర్ ఖాలీ స్థలము శ్రీకృష్ణుని విగ్రహానికి ఏర్పాటు చేశారు. దీనితో 5 రోజుల పాటు విశేషంగా శ్రీకృష్ణుడు భక్తుల పూజలు అందుకున్నారు. చివరి రోజున మంగలవారము కమిటి సభ్యులు పారిశ్రామిక వేత్త, గ్రామ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి జెడ్‌టిసి సభ్యులు వెంకటలక్ష్మమ్మలు పూజలు చేసిన అనంతరము కృష్ణుని పల్లకీని పట్టణ పురవీదుల వెంట మోశారు. ఈ కార్యక్రమమలు ప్రభోదనందస్వామి భక్తులు, వైసిపి నాయకుడు చిక్కెపల్లి ప్రసాదరెడ్డి ముక్కమల్ల గ్రామ ఉపసర్పంచు పోచావెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## గోనెగండ్లలో విద్యాస్థంస్థల బంద్ విజయవంతం



**గోనెగండ్ల ఆగస్టు 23 ప్రభాతవార్త :** విద్యారంగంలో నెల కొన్ని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మంగళవారం పలు విద్యార్థి సంఘాల చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది.మండలంలోని పలు విద్యాసంస్థలు బంద్ పాటించాయి.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సీఎం జగన్‌కు పతనం తప్పదని ఎఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి మునిస్వామి,డీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు,వీరన్న,ఐసా తాలూకా ప్రదాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జిల్లా కార్యదర్శి మహబుబ్‌బాషా,సతీష్‌నాయుడు,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నందికుమార్,పీడీఎస్యఊ నాయకులు నరేంద్రగౌడ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 117,85,84 జీవో లను రద్దు చేయలని కోరారు.ఈ జీవోల కారణంగా 75 శాతం మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు.హస్టల్స్‌కు 2018లో ఉన్న మెస్ బిల్లులే ఇప్పటికి కొనసాగుతున్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జిలు పెంచాలని,టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని,తరగతులు విలీనాన్ని ఆపివేయాలన్నారు.అమ్మఒడి,విద్యాదీవెనలకు ఎటువంటి షరతులు లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు వీలుకల్పించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు,మెస్ చార్జిలు వెంటనే విడుదల చేయాలన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



**ఆదోనిలీగల్, ఆగస్టు23, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో హిటెరో ల్యాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్‌మేళా జరిగింది. సంస్థ ప్రతినిధి సిమెనూ గొల్లపల్లి కళాశాలలోని 180 మంది బీయస్సీ కెమిస్ట్రీ, బికామ్ పూర్తి చేసిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌మేళాలో పాల్గొని అనుభవాన్ని పొందాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ దైవాదీనం రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీమోహన్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి రామక్రిష్ణ, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాప కులు తాయప్ప, బాలస్వామి, యుగంధర్‌రెడ్డి, నళిని, రంగనాథం, అరుంధతి, నాసీర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులు తప్పని సరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలి



**పగిడ్యాల,ఆగష్టు 23,ప్రభాతవార్త:** రైతులు తప్పని సరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతికుమార్ తెలిపారు. మంగళవారం విలేకర్లతో రైతుల ప్రయోజనాలు మరియు వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనేక పథకాలు పెట్టిందని ఆ పథకాలన్ని రైతులకు సక్రమంగా అంధించడంలో భాగంగానే పంటల వివరాలను ఈ క్రాప్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. రైతులు పండించిన పంటలకు ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టం వచ్చినపుడు ప్రభుత్వం అంధించే ప్రయోజనాలను పొందాలంటే తప్పని సరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు.తాము పండించిన పంటలను మద్దతు ధరతో ప్రభుత్వానికి విక్రయించుకోవాలన్నారు. ఈ-క్రాప్ నమోదు అయితేనే నష్టపరిహారం వస్తుందన్నారు. ఈ నెల 31లోగా 1బి, ఆధార్ కార్డ్ మరియు బ్యాంక్ పాస్‌బుక్ లతో స్తానిక రైతు భరోసా కేంద్రాలలో సంప్రధించాలన్నారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు23,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గోన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి వేడుకలు



**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151వ జయంతి వేడుకలు స్థానిక శాఖగ్రంథాలయంలోమంగళవారం గ్రంథాలయాధికారిణి కవితాబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్‌వారికి తెలుగువారి తెగువ చూపాడన్నారు.1928వ సంవత్సరం మద్రాస్‌లో సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకికి ఎదురుగా నిలిచి కాల్చ మని సవాల్ చేశాడు.ఇలా ఎన్నో పోరాటాలు చేసిన ఘనత ప్రకాశం పంతులకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు,కమిటీ సభ్యులు అల్లబకాష్,నటుడు దివాన్‌వలి.పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు తనిఖీ



**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త :** మండలంలోని నర్సాపురం,ఎస్.బోయినపల్లి,బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో పంటనమోదు ప్రక్రియను మంగళవారం మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష,ఉద్యానవన,సిరికల్చర్ అధికారులు విజయలక్ష్మీ,విజయ్‌కుమార్‌లతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలోని ప్రతిరైతు సాగుచేస్తున్న పంటను నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు.తెనేటీగల పెంపకం,వాటివల్ల కలిగే ప్రయెజనాలను నార్లాపురం గ్రామ రైతులకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్వో,ఆర్‌బికె సిబ్బంది,నార్లాపురం గ్రామసర్పంచ్ కోటిరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో పాఠశాలల మూసివేత'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 23, ప్రభాతవార్త :** రాజస్థాన్ రాష్ట్రంలోని ఓప్రైవేటు పాఠశాలలో దళిత విద్యార్థి పట్ల అనుచిత ప్రవర్తనకు నిరసనగా ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీస్ కొలిమిగుండ్ల మండల కమిటీ మండలంలోని వివిధ గ్రామాలలో పాఠశాలలను మూసి వేయించారు. ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు ఇరికమాను నాగేశ్వరావు, ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు నాగపుల్లయ్య, నాగరాజు, సురేష్, నాగన్న,రామాంజనేయులు, సూర్యప్రకాశ్ తదితరులు పాఠశాలలకు వెళ్లి బంద్‌కు సహకరించాలని కోరారు. విద్యార్థులను ఇంటికి పంపి, పాఠశాలలను మూసివేశారు. అదే విధంగా మరో వర్గానికి చెందిన ఎమ్మార్పీస్ మండల కమిటీ అధ్యక్షులు నాగంజనేయ, గోపాల్‌గారి దస్తగిరి, పెద్దనారాయణ, వెంకటక్రిష్ణయ్య, రామాంజనేయులు, పక్కీరయ్య, రామచంద్ర, సంజీవకుమార్ తదితరులు అయా గ్రామాల్లోని పాఠశాలలు తిరుగుతూ బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన అంబులెన్స్ పైలెట్



**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త :** సేవారత్న నేషనల్ అవార్డు-2022 సంవత్సరమునకు గాను వెల్దుర్తి 108అంబులెన్స్ సర్వీస్ పైలెట్‌గా ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్న షేక్.ఉస్మాన్‌బాష ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ ఛైర్మెన్,బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ అవార్డు ఆహ్వానపత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా నల్లారాధాక్రిష్ణ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజాఉద్యమకారులకు,సంఘసేవకులకు ,రచయితలకు,కవులకు, స్వచ్ఛందసంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు.ఈ సంవత్సరం నవంబర్13వ తేదిన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్‌ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.ఆల్‌ఇండియాలోని 26 రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరవుతారన్నారు.ఈ అవార్డు లెటర్ అందించిన బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్లారాధాక్రిష్ణకు ఏపి రాష్ట్ర అధ్యక్షులు జంపన శ్రీనివాస్‌గౌడ్‌కు అవార్డు గ్రహిత షేక్.ఉస్మాన్‌బాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన

**ఆలూరు,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాజస్థాన్ రాష్ట్రంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్వాల్‌ను కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ ఆలూరులో మంగళవారం విద్యాసంస్థలను బంద్ చేయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ దళిత విద్యార్థి హత్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ రాకేష్,జిల్లా సీనియర్ నాయకులు గూళ్యం మండల నాయకుడు చంద్రశేఖర్, టౌన్ నాయకుడు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బంద్ నిర్వహించని ప్రభుత్వ పాఠశాలలు



**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** విద్యార్థి సంఘాలు మంగళవారం ఇచ్చిన విద్యా సంస్థల బంద్ కార్యక్రమాన్ని పోలీసులు విఫలం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. గట్టి భంధోబస్తు మధ్య ప్రభుత్వ పాఠశాలలు యధావిధిగా కొనసాగాయి.ప్రైవేట్ పాఠశాలలు స్వచ్చంధంగా మూసివేశారు. ఈ సంధర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్న సంఘాల నాయకులను అరెస్టు యడం దారుణమని అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని వారు విమర్శించారు. డిమాండ్ల సాధనకై చేపట్టే ఉద్యమంపై ప్రణాళిక తయారు చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.ఇమ్రాన్, ఏఐయస్‌యఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, పి.డి.యస్.యు.జిల్లా సహాయ కార్యదర్శి ఆది పాల్గొన్నారు.

## 'అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ..'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 23, ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ సిమెంటు ఉత్పత్తి కంపనీ అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిభిరాన్ని మంగళవారం నిర్వహించారు. అల్ట్రాటెక్ యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్ రక్తదాన శిభిరాన్ని ప్రారంభించగా, సుమారు 100మంది అల్ట్రాటెక్ ఉద్యోగులు రక్తదానం చేశారు. న oద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదానం సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌హెచ్‌లు, హెచ్‌వోడిలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మోటార్లకు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకించండి

**ఆలూరు,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తలొగ్గి రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తుందని వీటిని ప్రజలు,రైతులు వ్యతిరేకించాలని రైతుసంఘం మండల కార్యదర్శి ఈరన్న అన్నారు. మంగళవారం స్థానిక జ్యోతిబసు భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యుత్ సవరనలో భాగంగా బిల్లును ప్రవేశపెట్టినా దేశంలోని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా మన రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగిస్తుందన్నారు. దీనిని వ్యతిరేకించకుంటే రైతాంగానికి తీవ్రనష్టం వచ్చే అవకాశముందన్నారు. కావున నేడు స్థానిక జ్యోతిబసు భవన్‌లో ప్రతిపక్ష పార్టీలు,ప్రజాసంఘాలు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి పోరాటాలకు సిద్దమవుతామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణ స్వామి,పరమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోగొట్టుకుపోయింది

**దేవనకొండ,ఆగష్టు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామానికి చెందిన మల్లెపల్లి రంగడు అనే రైతుకు చెందిన పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోగొట్టుకుపోయిందని మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. మండలంలోని ఎస్ తిమ్మాపురం రెవెన్యూలో స.నం.16 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబరు 2946/2013కి సంబంధించిన నాలుగు ఎకరాల ఐదు సెంట్లు గల (4.5)పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తీసుకుని గత ఐదు రోజుల క్రితం బస్సులో కర్నూలుకు వెళ్లడం జరిగిందన్నారు. బస్సు దిగిన తర్వాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చూసుకోగా కనిపించలేదన్నారు. ఆ తర్వాత బస్సులో వెతికినా,నా తోటి ప్రయాణికులను అడిగినా బస్టాండ్ ప్రాంగణంలో వెతికినప్పటికీ నా పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరకలేదన్నారు. నా పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోగొట్టుకుపోయాయని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడ ఫిర్యాదు చేయడం జరిగిందని రైతు తెలిపారు. ఎవరికైనా నా పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరికితే సంబంధిత ఫోన్‌నంబరు 9392035211కు ఫోన్ చేసి ఇవ్వగలరని కోరాడు.

## విద్యాసంస్థల బంద్ జయప్రదం

**ఆస్పరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యల పరిష్కారానికై మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ జయప్రదమైనట్లు ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శులు రవి,ఈశ్వర్‌లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి టీచింగ్,నాన్-టీచింగ్ పోస్టుల భర్తీ చేయాలని,పెంచిన విద్యార్థుల బస్సు చార్జీలు తగ్గించాలన్నారు. ఆగమేఘాల మీద తీసుకొచ్చిన ఎన్ఈపి 2020ని రద్దు చేసి, 3,4,5 తరగతుల విలీనాన్ని తక్షణమే ఆపేయాలన్నారు. విద్యాదీవెన,వసతి దీవెన,అమ్మఒడి అమలులో ఎటువంటి షరతులు లేకుండ దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వర్తింపచేయాలని,జీఓ 77ను రద్దు చేసి పిజీ విద్యార్థులకు మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేంద్ర,అశోక్,రఘు,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఎమ్మిగనూరు క్రైం ఆగష్టు 23 ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైయిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదిర్శ విజేంద్ర, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రంగన్న, డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు సురేంద్రబాబు తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలో వాముపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో వివిధ పాఠశాలలను బంద్ చేసి జూనియర్ కళాశాల నుండి సోమప్ప సర్కిల్ వరకు అర్థనగ్న ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహించడం జరగింది. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంను దేశంలో ఎక్కడా అమలు చేయకున్నా కూడ ఏపిలో ముఖ్యమంత్రి తన పైన ఉన్న కేసులను కాపడుకోవడం కోసం నరేంద్ర మోడితో మెప్పు కోస ం ఏపి విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేసే పద్దతిలో 117,85,84 జీవోలను తీసుకోస్తూ 3,4,5 తరగతులను హైస్కూల్ లో విలీనం చేస్తున్నట్లు నిర్ణయం దుర్మార్గం అన్నారు. పీజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, వివిధ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఖాదర్, గోవర్ధన్, జనార్ధన్,పాపానాయుడు, దస్తగిరి, సమీర్, అర్జున్, అజిత్, నరసింహ రెడ్డి,వెంకటేష్ తదితర విద్యార్థులు పాల్గోన్నారు.



## ఈక్రాప్ బుకింగ్‌కు రూ.20లు వసూలు..!



రైతు నుండి నగదు తీసుకుంటున్న రైతుభరోసా కేంద్ర అధికారి

**పత్తికొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం పంటనమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పంటనమోదును వ్యవసాయ సిబ్బంది ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో ఉచితంగా చేయడం జరుగుతుంది. అయితే మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో పంటనమోదు చేయడానికి రైతుభరోసా సిబ్బంది రైతుల నుండి రూ.20వేలు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూదేకొండలోని సచివాలయంలో ఒక డిజిటల్ అసిస్టెంట్, ఆర్‌బికె కేంద్రంలో ఒక అధికారి తప్ప ఏ అధికారి కూడ లేదు. దీంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సిఎం జగన్ రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల్లో ఎలాంటి అక్రమాలు జరుగకుండ ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని సచివాలయాలు, ఆర్‌బికె కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇలాంటి అవినీతి అధికారుల వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండ చూడాలని రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ప్రాంతీయ సంచాలకులు



ప్రభుత్వ పాఠశాలను తనిఖీచేస్తున్న అధికారి

**నంద్యాల విద్య, ఆగస్టు 23, ప్రభాతవార్త:** నంద్యాలలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు వెంకటక్రిష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పాఠశాలలో చదువుతునన ప్రతి విదాయర్థి అటెండెన్స్, ఉపాధ్యాయులు ఫిసియల్ అటెండెన్స్ తప్పని సరిగా చేయాలని తెలిపారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఉపాధ్యాయుడు లెసెన్ ప్లాన్‌ను తప్పని సరిగా రాయాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంధర్శించారు. జిల్లాలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను చూశారు. ప్రైవేట్ పాఠశాల టెక్స్ పుస్తకాల కొరకు ఈ నెల 24లోగా ప్రైవేట్ యాజమాన్యాలు డి.డి.లు చెల్లించాలని, ఆ విధంగా డి.డి.లు చెల్లించని ప్రైవేట్ పాఠశాలల రికగ్నిషన రద్దు చేయబడుతుం దనిఆయన హెచ్చరించారు. విద్యా హక్కు చట్టం యాక్ట్ 121(సి)అమలు తీరు టెన్షెన్ టెస్టియూ డైస్ ఇన్ ఫో, టీచర్ అటెండెన్స్ ఆప్ జేవీకె, కోర్టు కేసులు జిల్లా విద్యాశాఖాదికారి ఆఫీసులో మౌలిక వసతుల కల్పన, కావలసిన కంప్యూటర్లు మొదలగు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డి.ఇ.ఓ. శ్రీమతి వసుంధరాదేవి, ఎ.డి. శ్రీమతి అనురాద తదితరులు పాల్గొన్నారు.

సిబితో పూడిక తీస్తున్న దృశ్యం(2ఎంటిఎల్ఎం)

## చెట్నహాళ్ళిలో పారిశద్య పనులు

### -మాట నిలబెట్టుకున్న ఎంఎల్ఏ



జెసిబితో పూడిక తీస్తున్న దృశ్యం

**చెట్నహాళ్ళి(మంత్రాలయం), ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహాళ్ళి గ్రామంలో మంగళవారం అధికారులు పారిశుద్య పనులు చేపట్టారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి చెట్నహాళ్ళి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతుండగా ఎస్‌సి కాలనీలోని ప్రజలకు డ్రైనేజీ కాలువ దుర్గంధం వసు ్తందంటూ, డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించాలని కాలనీవాసులు ఎంఎల్ఏకు విన్నవించారు. తప్పకుండా కాలనీ వాసులకు దుర్వాసన రాకుండా డ్రైనేజీ కాలువలోని పూడికను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే జెసిబి సహాయంతో జాతీయ రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలోని పూడికను తొలగించారు. చెప్పిన 24 గంటలలోపు పూడికను తొలగించిన ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నందిశ్వరస్వామివారి విశేష పూజ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు23, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు న్విహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.



నందీశ్వర స్వామి పూజ

## ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఆగస్టు23, ప్రభాతవార్త ;** అర్హులైన ప్రతి పేదోడికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరవ చేర్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. మంగళవారం ఆదోని మున్సిపాలిటీలోని 19వ వార్డు మండిగిరి వీధిలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్లు మంజుల, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయశాంత, మధు, పట్టణ అధ్యక్షుడు దేవా, కౌన్సిలర్లు రమేష్‌యాదవ్, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మునీర్‌అహ్మద్, మార్కెట్‌యార్డు చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, నాయకులు రామలింగేశ్వరయాదవ్, అమాన్, రఫీక్‌అహ్మద్, వైస్ చైర్మన్ నరసింహులు, మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మితో పాటు మున్సిపల్, హౌసింగ్ బోర్డు, పోలీసు, రెవెన్యూ, వార్డు సచివాలయాల అధికారులు, వాలంటీర్లు గడపగడపకు తిరిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే చెప్పాలని మండిగిరి ప్రజలను అడిగారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని చెప్పారు.

## బ్రిటీష్ వారికి మొచ్చుమటలు పట్టించిన ఆంధ్రకేసరి టంగుటూరి : డిసిసి అధ్యక్షులు



**కర్నూలు, ఆగష్టు, 23, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి మొచ్చుమటలు పట్టించిన మన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. 1928వ సంవత్సరంలో మద్రాస్ పనట్టణంలో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా సైమన్ గోబ్యాక్ హర్తాళ్ కు భయపడి అగ్రనాయకులందరూ పట్టణాన్ని విడిచి వెళ్లిపోగా ప్రకాశం పంతులు ఒక్కరే స్వయంగా నిలబడి హర్తాళ్‌జరిపారని లక్షలమంది పాల్గొన్న ఈ ఉద్యమంలో బ్రిటీష్ వారి తుపాకీకి ఒక యువకుడు బలిఅయిరోడ్డు మీద పడిపోయిన యువకుడి వద్దకు వెళుతున్న ప్రకాశం పంతులును ముందుకు కదిలితే తుపాకీ తూటాలకు బలి కావల్సివస్తోందంటూ బ్రిటీష్ సిపాయిలు హూంకరించారు. వెంటనే ప్రకాశం పంతులు ఆవేశంలో చొక్కా విప్పి ముందుకు దూకి బ్రిటీష్ తుపాకీకి తన గుండెను చూపించి కాల్చుకోండిరా !అని ఎధిరించిన ధీశాలి అని ఒక్కసారిగా సిపాయిల ధైర్యం సన్నగిల్లింది ఉద్యమకారుల్లో ధైర్యం కొండంత పెరిగింది. తుపాకులు నేలచూపులు చూడగా ప్రకాశం కీర్తి ఆకాశాన్ని తాకింది. ఫలితంగా ఆంధ్రకేసరి వారి పేరు స్వరాజ్య చరిత్ర పుటలకెక్కింది. ఆనాటి నుండి ఆయన ఆంధ్రకేసరిగా ప్రసిద్ధులయినారని ఆంధ్రరాష్టానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారని సుధాకర్ బాబు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముందుగా మంగళవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా సందర్భంగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ బాబు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్ ఎస్సీ సెల్ డబ్యూ సత్యరాజ్ ఈశ్వర్ ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి సుంకన్న కాంగ్రెస్ నాయకులు సౌల్ రాజు లక్ష్మన్న ఖాజా హూస్సేన్ దేవదాసు మహిళా కాంగ్రెస్ ప్రమీల కెవి లక్ష్మీ మొదలగు వారు తదితరులు పాల్గొన్నారు.

## వేళకు రారు... సక్రమంగా విధులు నిర్వహించరు

### - అంగన్‌వాడీ వర్కర్లపై అధికారులు ప్రజాప్రతినిధులు అగ్రహం



అంగన్‌వాడీ సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీడీవో

**గోనెగండ్ల ఆగష్టు 23 ప్రభాతవార్త :** మండలంలోని పనిచేసే అంగన్‌వాడీ వర్కర్లపై మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అగ్రహం వ్యక్తం చేశారు. వేళకు సెంటర్‌లకు రారు...సక్రమంగా విధులు నిర్వహించరు అంటు పలు గ్రామాల ఎంపీటసులు, సర్పంచ్‌లు, ఎంపీడీవో మండల మీట్‌లో ఐసీడీఎస్ అధికారులును నిలదీశారు. మంగళవారం ఎంపీడీవో సమావేశభవనం నందు మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంకు ఎంపీపీ టి.నసూరుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఏ గ్రామంలో కూడా సరైన సమయంకు అంగన్‌వాడీ నిర్వహకులు రావడంలేదని ఆరోపించారు. అంగన్‌వాడీ వర్కర్లకు సమస్యలు ఉంటే మా సలహాలు కూడా తీసుకోవడం లేదని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. అగ్రహారం గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే ఒకే కేంద్రంలో రెండు కేంద్రాలకు చెందిన విద్యార్థులను ఉంచుతున్నారని ఆ గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఆరోపించారు. ఇందుకు స్పందించిన ఏసీడీపీవో మద్దమ్మ మాట్లాడుతూ మండలంకు కొత్తగా వచ్చాము త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాటాడుతూ జలజీవన్ పథకం కింద మండలంలో కున్నూరు, తిప్పనూరు, వేముగోడు, గ్రామాలు ఎంపికయ్యాయి. కున్నూరుకు రూ.29.69 లక్షలు, తిప్పనూరుకు రూ.28.10 లక్షలు, వేముగోడుకు రూ.30.80లక్షలు విడుదలయ్యాయని వారు టెండర్ పనులు ముగిశాయి, పనుల ప్రారంభమవుతాయని తెలిపారు. పీఆర్ఏఈ శివశంకర్ మాట్లాడుతూ మండలంలో గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్‌సెంటర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణ పనులు త్వరలో చేపట్టందుకు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని గృహలకు సంబందించిన బిల్లులు వెంటనే అందజేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ లక్ష్మన్న తెలిపారు. ఎపీవో మాట్లాడుతూ ఉపాధి పనులు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామని అన్నారు. అమృత సరోవర్ పథకం కింద గుంతలలో ఉన్న పూడిక తీస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో వినోద్‌కుమార్, పలు శాఖ అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు రవూఫ్, వైస్ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులు కృత్రిమ ఎరువులు వాడండి - సర్పంచ్ చలవాది రంగమ్మ



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్

**హొళగుంద, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రైతులు తమ పంటపొలాలకు కృత్రిమంగా తయారు చేసిన ఎరువులు వాడాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, ఉప సర్పంచ్ మీనాక్షమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు ఎస్‌డబ్ల్యుసి తడి, పొడి చెత్త ప్రతిరోజు ఉదయం వార్డుల వారిగా పంచాయతీ ట్రాక్టర్ మరియు ఆటోలు 11మంది సిబ్బందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ట్రాక్టర్, ఆటోల ద్వార ఎస్‌డబ్ల్యుసి సెంటర్‌కు తరలించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా కంపోస్టు ఎరువులను తయారు చేస్తున్నట్లు వారు తెలిపారు. కంపోస్టు ఎరువులను నాల్గోసారి తయారు చేశామన్నారు. అవగాహన లేక రైతులు ఎక్కువగా రసాయన ఎరువులు వాడుతున్నారన్నారు. అలాగే అగ్రికల్చర్ మండల అధికారి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి కృత్రిమ ఎరువులువ వాడేలా చూడాలన్నారు. జెఎస్ఎస్ తడి, పొడి చెత్త తమ బుట్టల్లో పెట్టుకుని గ్రామ పంచాయతీ ఆటో లేదా ట్రాక్టర్లలో వేయాలని గ్రామస్తులకు సూచించారు. చెత్తను ఎక్కడ కూడ బయట పడేయరాదన్నారు. అలాగే వర్షాకాలంలో తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, సచివాలయ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, తడి, పొడి చెత్త సిబ్బంది పాల్గొన్నారు.

**ముఖ్య గమనిక :-** నేడు 20హెచ్‌పి అదనపు మోటర్ బిగిస్తుండడంతో హొళగుంద గ్రామస్తులకు నీటి అంతరాయం ఉంటుందని సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు తెలిపారు. కావున గ్రామస్తులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మండల సమావేశంలో మాట్లాడుతున్న యం.పి.పి

**వెలుగోడు, ఆగష్టు 23, ప్రభాతవార్త:** మండల సరవసభ్య సమావేశంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారించేందుకు అధికారులు, పాలకులు తమ వంతుగా కృషిచేయాలని యం.పి.పి.లాలం రమేష్ అన్నారు. మంగళవారం యం.పి.వి.అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారిగా అధికారులు తమ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పథకాలను సభ ముందు పెట్టారు. పంచాయితీరాజ్, విద్యుత్, రెవెన్యూ, ఆరోగ్య శాఖలపై పలు సమస్యలు సభ దృష్టికి వచ్చాయి. విద్యుత్ లైన్‌మెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరి గోడ ఎత్తుకు ప్రతిపాదనలు పంపామని మంజూరు అయిన వెంటనే పనులు చేపడుతామన్నారు. శుద్ధ జలాలను సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీంలో గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో పనులు జరగడంలేదని ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏ.ఇ. పక్కీరయ్య అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రాత్రిపూట మందుబాబులకు అడ్డగా మారిందని వారి ఆగడాలను అరికట్టాలని వైద్యులు కోరారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా వార్డులు అందుకున్న అధికారులను దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యం.పి.డి.ఓ.అమానుల్లా, పంచాయితీ కార్యదర్శిలు సుంకన్న, నాగరాజు, చౌదయ్య, హోరిలీ జడ్పీటిసి అమీరున్‌బీ, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ సయ్యద్‌సులేమాన్, మండల ఉపాధ్యాక్షులు నసిరుద్దీన్, యం.పి.టి.సి.లు చాన్‌బాషా, జనాబ్‌రెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు తప్పక చేసుకోవాలి



పంటనమోదును పరిశీలిస్తున్న అధికారులు

**ఆదోని రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రైతులందరు పంటనమోదును తప్పనిసరిగా చేసుకోవాలని తహశీల్దార్ వెంకటలక్ష్మి, మండల వ్యవసాయాధికారి పాపిరెడ్డిలు అన్నారు. మంగళవారం పంటనమోదు కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఏఓ పాపిరెడ్డిలు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 37రైతుభరోసా కేంద్రాల్లో రైతులు వేసిన పంటలను సంయుక్త పర్యవేక్షన కింద పంట నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామసర్వే అధికారి, మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొంటున్నారన్నారు. కావున ప్రతి గ్రామంలోని రైతులు తాము వేసిన పంటలను రైతుభరోసా కేంద్రం నందు నమోదు చేసుకోవాలన్నారు. ప్రకృతి విపత్తుల నుండి పంట అమ్ముకోవడానికి మరియు బ్యాంకు లోన్ సౌకర్యం కొరకు ఈ పంటనమోదు కార్యక్రమం చేయడం జరుగుతుందని కావున రైతులందరు పంటనమోదు చేసుకోవాలన్నారు.

## నారాలోకేష్ అరెస్టు దారుణం



నల్లరిబ్బన్లతో నిరసన చేస్తున్న టిడిపి నాయకులు

**ఆస్పరి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శ్రీకాకుళం జిల్లా పలాసలో అరెస్టు చేయడం దారుణమని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మాజీ మండల కన్వీనర్ ఎస్ తిమ్మన్నలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కులో టిడిపి నాయకులు నల్లరిబ్బన్లు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అతిదారుణంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇలాంటి వారు ప్రజాపాలనకు పనికిరారన్నారు. తెదేపా తరుపున ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పలాసలో రాజకీయ కక్షలతో ప్రభుత్వం తప్పుచేసేందుకు ప్రజల నుండి వెల్లువెత్తుతున్న ఆగ్రహ జ్వాలలకు వణికిపోతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అర్థరాత్రి కూల్చివేతలు, అక్రమ కేసులు పెట్టి టిడిపిని అడ్డుకోవడం మంచిది కాదని హెచ్చరించారు. ఏదిఏమైనా రాష్ట్రంలో మూర్ఖంగా వ్యవహరిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలే బుద్దిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ సాలీసాహెబ్, జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు నరసన్న, రహంతుల్లా, సీనియర్ నాయకులు కృష్ణాయాదవ్, మల్లేశప్ప, రవిప్రకాష్, ముత్తుకూరు ఆచారి, ఆలూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి రాజ్‌కుమార్, అక్బర్ తదితరులున్నారు.

## చవితి ఉత్సవాలను భక్తిభావంతో నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న సీఐ సుబ్బరాయుడు

- మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలి
- గ్రామీణ ప్రాంతాల్లో మూడవ రోజే నిమజ్జనం - నిమజ్జనం ఊరేగింపులో డీజేలు, అశ్లీల నృత్యాలను అనుమంతించం
- సీఐ సుబ్బరాయుడు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు23, ప్రభాతవార్త:** బనగానపల్లె పోలీస్‌స్టేషన్ సర్కిల్ పరిధిలోని బనగానపల్లె, అవుకు మండలాల పరిధిలో ఈనెల 31వ తేది నుండి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభంకానున్న దృష్ట్యా ప్రజలు ఉత్సవాలను భక్తిభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ సుబ్బరాయుడు సూచించారు. మంగళవారం సీఐ సుబ్బరాయుడు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మండపాలలో వినాయకులను నిలిపే ఒక రోజు ముందు తమకు వారు నిలిపే ప్రదేశం, నిర్వాహకుల పేర్లు, ఏ రోజున ఏ చోట వినాయకుని నిమజ్జనం చేస్తారో వాటి వివరాలను పొందుపరిచి తమకు వినతిపత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతిలేదని మహిళలు, హిజ్రాల అశ్లీల నృత్యాలను అనుమతించమని ఆయన తెలిపారు. పోలీస్ బందోబస్తుకు ఏర్పాటుకు అనుకూలంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా గ్రామీణ ప్రాంతాల్లో మూడవ రోజు, మండల కేంద్రంలో ఐదవ రోజున నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. పోలీసుల నిబంధనల మేరకు వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో, భక్తిభావంతో జరుపుకునేందుకు ప్రజలు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాలను, నిమజ్జన కార్యక్రమాలను ప్రతిఒక్కరు ప్రశాంతంగా జరిగేలా సహకరించి విజయవంతం చేయాలని సీఐ కోరారు.

## రూ.41,32,500లు ఆస్పరి కూరగాయల మార్కెట్ వేలం



వేలంపాట నిర్వహిస్తున్న పంచాయతీ అధికారులు

**ఆస్పరి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టమోటా, కూరగాయల దినసరి కూరగాయల మార్కెట్ వేలంపాటను శ్రీసాయి వెజిటేబుల్ నర్సరీ యజమాని దబ్బల నరసన్న రూ.41,32,500లకు పాట పాడి దక్కించుకున్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో మొత్తం ఐదుగురు పాటదారులు పాల్గొనగా జరిగిన వేలంపాటలో దబ్బల నరసన్న అత్యధికంగా రూ.41,32,500లు వేలంపాట పాడి దక్కించుకున్నారు. గతంలో ఈ వేలంపాటలో రూ.18లక్షలకు పోగా ఈ ఏడాది రూ.41,32,500లకు పోగా ఈ ఏడాది పంచాయతీకి అదనంగా రూ.23లక్షలకు పైగా ఆదాయం చేకూరిందన్నారు. ఈ వేలంపాటలో ఈఓఆర్‌డి సూర్యనరసింహారెడ్డి, పత్తికొండ డిఎల్‌పిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఇంద్రాణి, పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ రామాంజినేయులు, జడ్‌పిటిసి దొరబాబు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, మాజీ మండల కన్వీనర్ సుంకర రామాంజనేయులు, మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సొసైటీ సిఈఓ అశోక్, వైకాపా కన్వీనర్ పెద్దయ్య, కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, సచివాలయ ఉద్యోగులు తదితరులున్నారు.

## మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ మంత్రి



ఆలయంలో మంత్రి దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు23, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంగళవారం నాడు మధ్యప్రదేశ్ మైనింగ్ ఆండ్ లెబర్ శాఖ మంత్రివర్యులు బ్రిజేంద్ర ప్రతాప్‌సింగ్ సతి సమేతంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం సహయ కార్యనిర్వహణాదికారి ఐఎన్‌వి. మోహన్ స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.

## ఘనంగా దుర్గాదేవి రథోత్సవం



భక్తులమధ్య మారెమ్మ రథోత ్సవం నిర్వహిస్తున్న దృశ్యం(

**మంత్రాలయం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం-రచ్చుమర్రి గ్రామల మధ్య వెలసిన శ్రీ విజయదుర్గాదేవి(మారెమ్మదేవి) రథోత ్సవవేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రెండు గ్రామాల అమ్మవారి భక్తులు ఈ వేడుకలను భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా భక్తులు ఉదయం నుండే భారీగా తరలివచ్చి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం రచ్చుమర్రి గ్రామ చిన్నారులు, మహిళలు కుంభాలతో, కళశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ప్రభావళి(ఉచ్చాయి) ఉత ్సవ ఊరేగింపు కనులవిందుగా సాగింది. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ ఉత ్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవనబండలో చోరీ

**పత్తికొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో బ్యాంకు ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగింది. వివరాలు ఇలా వున్నాయి. దేవనబండ గ్రామంలో బ్యాంకు ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో కుటుంబ సభ్యులందరు వారంరోజుల క్రితం ఢిల్లీకి వెళ్లడం జరిగింది. ఢిల్లీ నుండి తిరిగి మంగళవారం ఇంటి చేరుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఇంటిని చిందరబందరం చేశారు. అలాగే బీరువాను పగలగొట్టి బంగారు పోయినట్లు సమాచారం.